
# MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం



# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | మంగళవారం 27 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-


# తెలుగుదేశంలో కార్యకర్తే అధినేత

- పార్టీకి ప్రాణం, ఆయుధం కూడా కార్యకర్తలే
- కార్యకర్తల త్యాగాలు వృథా కానివ్వం, అండగా ఉంటాం
- అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలనకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్
- 'స్టేట్ ఫస్ట్' మన సంకల్పం- 'పాజిటివ్ పాలిటిక్స్' మన విధానం
- బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన ఏకైక పార్టీ టీడీపీనే
- 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి రికార్డ్ సృష్టించాం
- తొలిరోజు ప్రసంగంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు
- వచ్చే ఎన్నికల్లో కడపలో 10కి 10 అసెంబ్లీ స్థానాలు గెలుద్దామని పిలుపు

**అంకుశం ప్రతినిధికడప,మే 27:**

కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలు సిసలైన అధి నేతలని, పార్టీకి ప్రాణం-ఆయుధం కూడా కార్య కర్తలేనని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విధ్వంస పాలకులను ఎదురొడ్డి పోరాడిన కార్యకర్తల త్యాగాలు వృథా కానివ్వమని, వారికి అండగా ఉండి సంక్షేమం అంది స్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, - మిగతా2లో



# థియేటర్ల బంద్ ఎవరి పని.. విచారణ చేయాల్సిందే

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**



సినిమా హాళ్ల బంద్ ప్రకటనలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు మంత్రి కందుల దుర్గేష్ వివరాలు అందజేశారు. ఈ క్రమంలో సినిమా థియేటర్‌లు, సినీపరిశ్రమలో సమస్యలపై పవన్ కళ్యాణ్ మీడియా ప్రకటన విడుదల చేశారు. సినిమా హాళ్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. థియేటర్లలో ఆహార పానీయాల నాణ్యత, ధరలపై నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. తన సినిమా అయినా సరే టికెట్ ధరల పెంపు కావాలంటే ఫిలిం ఛాంబర్ ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తుందని తెలిపారు. సినిమా హాళ్ల బంద్ వెనుక ఉన్న శక్తులేమిటో విచారించాలని ఆదేశించారు. ఈ అవాంఛనీయ పరిస్థితికి కారకుల్లో జనసేన తరఫువాళ్ళు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దని అన్నారు. రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ఆ దిశగా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. కొత్త చిత్రాలు విడుదల సందర్భంలో టికెట్ ధరల పెంపు నిమిత్తం నిర్మాతలు, వారికి సంబంధించిన వారు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానాన్ని అమలు చేయాలని అన్నారు. త్వరలో విడుదలయ్యే - మిగతా3లో



# రేపు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో వైఎస్ జగన్ భేటీ

**తాడేపల్లి**

రేపు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం కానున్నారు. ఈ సమావేశం లో మండపేట, మదనపల్లె మున్సిపాలిటీలతో పాటు గొల్లప్రోలు నగర పంచాయతీ, పెనుకొండ మండల నేతలతో వైఎస్ జగన్ భేటీ కానున్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో వరుస సమావేశాల్లో భాగంగా తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఈ కార్యక్రమం జరగనుంది.

## ఐదుగురు మావోయిస్టు నాయకుల మృతదేహాలను కుటుంబాలకు

# ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య




- పోలీసులచే మూకుమ్మడిగా కాల్చివేయడం అమానుషం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆవేదన

**అంకుశం ప్రతినిధి విజయవాడ మే 27**

ఈ నెల 21వ తేదీన చత్తీస్‌ఘడ్‌లో రాష్ట్రం లోని నారాయణపూర్ జిల్లా మాడ్ ప్రాంతంలో భద్రతాదళాల కాల్పుల్లో చంపబడ్డ సీపీఐ మావోయిస్టు కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబళ్ల కేశవరావు, సజ్జానాగేశ్వరరావు,రాకేష్,విజయలక్ష్మి, కర్నూలు జిల్లా ములుగుందం గ్రామానికి చెందిన లలిత తదితరుల మృతదేహాలను మృతుల బంధువులకు ఇవ్వకుండా పోలీసులే కాల్చివేయడం అమానుషమని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారుకనీస మానవీయ విలువలకు విరుద్ధం.దీనిని వ్యతిరేకిస్తూ సిపిఐ సిపిఎం పిఓపి ,విరసం, డెమోక్రసీ, ఇతర ప్రజా సంఘాల ఆధ్వరంలో స్థానిక - మిగతా2లో

# కడప క్రికెట్ స్టేడియం అభివృద్ధికి కృషి




- ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- ఏసీఏ అధ్యక్షుడు,ఎంపి కేశినేని శివనాథ్ ను సన్మానించిన భరత్ రెడ్డి
- కడప క్రికెట్ స్టేడియం సందర్శించిన ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**విజయవాడకడప : మే 27**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కు అనుబంధంగా ఉన్న కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామనికడప క్రికెట్ స్టేడియంలో జాతీయ క్రికెట్ మ్యాచులు జరిగే విధంగా చర్యలు తీసుకోవటంతో పాటు, స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తానని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి కడప పుట్టంపల్లె లోని కడప క్రికెట్ స్టేడియాన్ని మంగళవారం సందర్శించారు. కడప స్టేడియంకు విచ్చేసిన ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ కి కడప డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భరత్ రెడ్డి, సెక్రటరీ రెడ్డి ప్రసాద్, స్టేడియం కన్వీనర్ సంజయ్ కుమార్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. ఎంపి కేశినేని శివనాథ్ తో పాటు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ను శాలువాతో సత్కరించారు.

ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కడప క్రికెట్ స్టేడియం అంతా పరిశీలించారు. క్రీడాకారులు, సంబంధిత సిబ్బందితో మాట్లాడారు. వారికి కావాల్సిన సదుపాయాలు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు అనుగుణంగా అన్నీ సౌకర్యాలు కల్పించామనీ, మరిన్నీ మెరుగైన వసతులు అందుబాటులోకి తీసుకువస్తామని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆందోళనలో రైతన్న

- ఐదారు రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం.. ఒక్క సమీక్ష చేశారా?
- ఉమ్మడి జిల్లాకు 1.14 లక్షల క్వింటాళ్లు మాత్రమే కేటాయించడమేంటి?
- అసలు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఉన్నారా?
- తక్షణం ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలి
- విత్తనాల పంపిణీ ప్రారంభించి ఎరువులు అందుబాటులో ఉంచండి
- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



**అంకుశం న్యూస్‌అనంతపురం, మే 27 :** :ప్రజాప్రతినిధులు తమ స్వార్థం, స్వప్రయోజనాలను వీడి ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగాన్ని ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఖరీఫ్ సీజన్ ముంచుకొస్తున్నా అన్నదాతల గురించి పట్టించుకునే నాథులే కరువయ్యారని, ఇప్పటి వరకు కనీసం ఒక్క సమీక్ష చేసిన పాపానపోలేదని మండిపడ్డారు. ఇకనైనా నిర్లక్ష్యం వీడి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నైరుతి రుతుపవనాలు ఇప్పటికే కేరళ తీరాన్ని తాకాయని, మరో ఐదారు రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుందన్నారు. విత్తన కేటాయింపులు, సరఫరా విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు 15 లక్షల ఎకరాలకు పైబడి అన్ని పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేసినట్లు తెలిపారు. ఇందుకోసం 3.11 లక్షల క్వింటాళ్ల విత్తనం అవసరమని ప్రతిపాదనలు పంపితే కేవలం 1.14 లక్షల క్వింటాళ్లు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. గత ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు నష్టపోయాయని, ఈ ఏడాది ముందస్తుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికంగానే పంటలు సాగు అవుతాయన్నారు. ఓ వైపు రైతులు పంట సాగు సన్నాహకాల్లో ఉన్నా ఇప్పటి వరకు వేరుశనగ, కంది, ఆముదం, మొక్కజొన్న, పత్తి తదితర విత్తనాలు సరఫరా కాలేదన్నారు. గత రబీలో నాణ్యమైన విత్తనాలు వచ్చినా వాటిని కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోలేదన్నారు. రబీలో సాగు చేసిన వేరుశనగ అంతా ఇతర జిల్లాలకు తరలిపోయిందన్నారు. సాగుకు తగ్గట్టుగా విత్తనాలు అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం విఫలమవుతోందని తెలిపారు. 40 శాతం సబ్సిడీతో వేరుశనత విత్తనం సరఫరా చేస్తామని చెబుతున్నారని, ఈనెలాఖరులోగా అన్ని రకాల విత్తనాల పంపిణీని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయే అవకాశం ఉందన్నారు.

**ఇస్తామన్న పెట్టుబడి సాయం ఏదీ?**

వైఎస్ జగన్ హయాంలో రైతులకు పెట్టుబడి సాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.13,500 అందజేశాయని అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. గత ఎన్నికల సమయంలో అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు అందిస్తామని చెప్పిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక కేంద్రం వాటాతో కలిపి రూ.20 వేలు ఇస్తామని అంటున్నారన్నారు.

**ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలి**

2023- 2024 ఖరీఫ్‌లో 17 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఎన్నికల తర్వాత కేంద్ర బృందం కూడా పర్యటించిందన్నారు. కానీ ఇప్పటి వరకు ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదన్నారు. అదేవిధంగా 2024 ఖరీఫ్ సీజన్‌లో కూడా పెద్ద ఎత్తున పంటలు నష్టపోయారని, కానీ కేవలం 7 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించారన్నారు. సెంట్రల్ టీం వచ్చి వెళ్లినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకున్న దాఖలా లేదని తెలిపారు.

**ఒక్క సమీక్ష అయినా చేశారా?**

ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఒక్క సమీక్ష అయినా జరిపారా? అంటూ ప్రజాప్రతినిధులపై అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. రైతుల కష్టాలను ఇప్పటికే ప్రతిపక్షాలు, రైతు సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాయని.. పత్రికల్లో కూడా అనేక కథనాలు వస్తున్నట్లు చెప్పారు. ఇటీవల తాను వ్యవసాయశాఖ జేడీతో మాట్లాడితే వారం, 10 రోజుల్లో విత్తనాలు పంపిణీ చేస్తామని అంటున్నారని, కానీ రైతులకు అవసరమైన మేరకు విత్తనాలు అందే పరిస్థితి లేదని అధికారులే చెబుతున్నారన్నారు.

ఆదాయం, వ్యాపారాలపైనా దృష్టి రైతులు అష్టకష్టాలు పడుతుంటే ప్రజాప్రతినిధుల దృష్టంతా ఆదాయం, వ్యాపారాలపైనే ఉందని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు.

# జగన్మోహన్ రెడ్డి మాకు కౌంట్ కూడా కాదు





అనంత నుంచి మహానాడుకు భారీ కాన్వాయ్ తో బయలుదేరిన దగ్గుపాటిప్రసాద్

**అంకుశం న్యూస్ అనంతపురం మే 27:** జగన్మోహన్ రెడ్డి మాకు కౌంట్ కూడా కాదని అతను ఒక చచ్చిన పాము అని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కామెంట్ చేశారు. మంగళవారం నుంచి కడప వేదికగా జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి ఆయన భారీ కాన్వాయతో బయలుదేరారు. అర్బన్ టిడిపి కార్యాలయం నుంచి ఈ ర్యాలీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. జై చంద్రబాబు.. జై నారా లోకేష్ అంటూ కాన్వాయ్ ముందుకు కదిలింది. తొలి రోజు కేవలం కొద్ది మంది ఆహ్వానితులతో మాత్రమే మహానాడుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో కరోనా, ఇతర పరిస్థితులను దృష్ట్యా తాము మహానాడును ఘనంగా నిర్వహించలేక పోయామన్నారు. ఈసారి జగన్ రెడ్డి ఇలాకాలో భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్బన్ నియోజకవర్గం నుంచి 15వేల మందికి తక్కువ కాకుండా ఈ కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. బహిరంగ సభకు భారీ స్థాయిలో ఏర్పాట్లు కూడా చేసినట్లు చెప్పారు. కార్యకర్తలకు, నాయకులు ఏ కష్టం వచ్చినా ముందుండే పార్టీ తెలుగుదేశం అన్నారు. ఇటీవల ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సోదరి, బావ ప్రమాదానికి గురైతే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి స్పెషల్ ఫ్లైట్లు వేశారని గుర్తు చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో కోటి సభ్యత్వాలు చేశామని ఇది ఏ ప్రాంతీయ పార్టీకి లేదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ఎప్పటికీ తమ ప్రభుత్వం చేయదని ఆయన స్పష్టం చేశారు. గతంలో సభలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలంటే పరదాలు కట్టడం, చెట్లు కొట్టడం వంటివి చేసేవారని అలాంటి అవసరం తమకు లేదన్నారు. మేము ఏ కార్యక్రమం చేసినా బహిరంగంగా ప్రజల మధ్యనే చేస్తున్నామన్నారు. జగన్ రెడ్డిని టార్గెట్ చేయాల్సిన అవసరం తమకు లేదని ఆయనకంత సీన్ కూడా లేదని దగ్గుపాటి అన్నారు. తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటన్నదే మహానాడు ద్వారా మరోసారి చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## ధర్మవరం పట్టణంలో రాక్ గార్డెన్

పచ్చదనానికి మరో మైలురాయి:



**అంకుశం న్యూస్ ధర్మవరం, మే 27 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణానికి మరో అభివృద్ధి చిహ్నంగా నూతనంగా రాక్ గార్డెన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంత్రిగారి ఆదేశాల మేరకు మంగళవారం పోతుకుంట కాలనీలో రాక్ గార్డెన్ ఏర్పాటుకు తగిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ అండ్ ఆరోమాటిక్ ప్లాంట్స్ బోర్డ్ సీఈఓ చంద్రశేఖర్, ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, రాక్ గార్డెన్ ఏర్పాటుతో ధర్మవరం పట్టణం మరింత పచ్చదనంతో నిండిపోతుంది. ప్రత్యేకంగా వైద్య మరియు సుగంధ మొక్కల ప్రదర్శనతో ఈ తోటను ప్రజలకు ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే కేంద్రంగా తీర్చిదిద్దనున్నాము, అని అన్నారు. అలాగే ఇది నగర ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అందించడమే కాక, పర్యాటక ఆకర్షణగా మారున్నదని తెలిపారు. రాక్ గార్డెన్‌లో వైద్యపరమైన విలువ కలిగిన మొక్కలు, సుగంధ వృక్షాలు, నడక మార్గాలు, విశ్రాంతి మండపాలు, ప్రకృతి వాతావరణాన్ని అనుభవించే వేదికలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

### సీజనల్ వ్యాధులు

## ప్రబలకుండా చర్యలు తీసుకోండి

- పిఆర్ వన్ యాప్ లో సరైన వివరాలు నమోదు చేయండి
- స్వచ్ఛంద-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టండి
- జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**అంకుశం ప్రతినిధి నంద్యాల, మే, 27 :-** గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం, ఐహెచ్హెచ్ఎల్, సోక్ పిట్స్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, చెత్త సంపద తయారీ కేంద్రాలు తదితర అంశాలపై డిఆర్ఈఓ, డిఈఈ, ఎఈ, డిప్యూటీ ఎంపిడిఓలు, ఈఓఆర్డీలు, ఎంఆర్సిలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఇంచార్జి డిపిఓ శివారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, డిపిఆర్సి మంజులవాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఎక్కడపడితే చెత్తాచెదారం పేరుకుపోయిందని పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉండేలా మనసు పెట్టి పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలున్నాయని వాటి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం ఉండకుండా పరిశుభ్రత చర్యలు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ట్యాంకులపైన, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా ఎంపిడిఓలు, ఈఓఆర్డీలు ఒక చిన్న పిట్ ను తవ్వించి చెత్తంతా ఒకచోట చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామాల్లో ట్యాంకులను పరిశుభ్రం చేసి తదుపరి పరిశుభ్రం చేయాల్సిన తేదీని కూడా ట్యాంకుపై వ్రాయాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ట్యాంకు క్లీనింగ్ రిజిస్టరు కూడా నిర్వహించి చుట్టుపక్కల ఉన్న ప్రజలచే సంతకాలు చేయించాలన్నారు. నీటిని ఎప్పటికపుడు క్లోరినేషన్ చేయాలని జిల్లాలో 20 నుండి 120 కిఎల్ సామర్థ్యం ఉన్న ట్యాంకులు ఉన్నాయని, అవసరాన్ని బట్టి నీటిలో ఎంతమేరకు బ్లీచింగ్ పౌడర్ కలపాలన్నది కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో నీటి పరీక్ష కిట్లు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నీటి ప్రవాహం చుట్టూ చెత్తచెదారం ఉండకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో డయేరియాను నివారించడానికి గాను ఇన్లైన్ క్లోరినేషన్ తప్పనిసరిగా అందించాలన్నారు. ఒక్కసారి విరోచనాలు అయినా కూడా దగ్గరలోని పిహెచ్సి/సిహెచ్సి చేర్పించి చికిత్స అందించాలన్నారు. వర్షాకాలం ఆరంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముమ్మర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు 1971 మంజూరు చేసామని అందులో ఇంకా 930 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఈఓఆర్డీలు, ఎంఆర్సిలను కలెక్టర్ ఆదేశించారు

## యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ లో జిల్లా టాప్ లో ఉండాలి

- : రిజిస్ట్రేషన్స్ పై గంట గంటకు మానిటర్ చేయాలి
- : వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అంకుశం న్యూస్ అనంతపురం, మే 27 :** యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ లో జిల్లా టాప్ 3 లో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి యోగాంధ్ర క్యాంపెయిన్ పై వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యాశాఖ, డిఆర్డిఏ, డ్వామా, హౌసింగ్, హెల్త్, ఆయుష్, స్పోర్ట్స్, తదితర శాఖల క్షేత్రస్థాయి అధికారులతో పలు దఫాలుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో క్షేత్రస్థాయి అధికారులు అందరిచేత యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ చేయించాలని, రిజిస్ట్రేషన్స్ పై జిల్లా అధికారులు నిత్యం మానిటర్ చేయాలన్నారు. గంటకు 5 వేల రిజిస్ట్రేషన్స్ చేయించాలని, గంటగంటకు మానిటర్ చేసి రిజిస్ట్రేషన్స్ మరిన్ని పెంచాలన్నారు. రిజిస్ట్రేషన్స్ లో జిల్లా టాప్ 3 లో ఉండేలా చూడాలని, ప్రజలు, వారి కుటుంబ సభ్యులు, అధికారులు, ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్స్ చేసుకోవాలని, అధికారులంతా రిజిస్ట్రేషన్ పై మరింత దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని విద్యాశాఖ పరిధిలో ఉపాధ్యాయులు, పిల్లలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆయా శాఖల మండల అధికారులు రిజిస్ట్రేషన్స్ విస్తృతస్థాయిలో చేయించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి .

జిల్లాకలెక్టర్ టి. ఎస్. చేతన్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి, మే ,27 :** శ్రీ సత్య సాయిజిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎన్.హెచ్ 342 , ఎన్ హెచ్ 716 జి ,జాతీయ రహదారులు, వివిధ భూ సేకరణ సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ కేటాయింపు ప్రతిపాదనలపైన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నియమ నిబంధనల మేరకు నివేదికలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు సంబంధిత అధికారులు కలెక్టర్ కార్యాలయానికి నివేదికల అందజేయాలని ఆదేశించారు %చీ౦% 342:ప్యాకేజీ బుక్క పట్నం మండలం బుచ్చైగారిపల్లి భూ సేకరణకు సంబంధించిన పనులపై సమీక్షించారు. ముదిగుబ్బ మండలం దొరిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల గోడ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్యాకేజీ 2:పుట్టపర్తి మండలం అమగొండ పాళం గ్రామం మరియు చెల్లింపు పెండింగ్‌లో సమీక్షించారు.ఎలాంటి పెండింగ్లో లేకుండాసత్వరమే పూర్తి చేయాలి అధికారులను ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో భారత జాతీయ రహదారుల అథారిటీ వారు సంబంధిత తహసీల్దార్ లతో మరియు రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయ సహకారం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పెనుగొండ ఆనంద్, పుట్టపర్తి సువర్ణ, కదిరి శర్మ, ధర్మవరం మహేష్ ఎన్ హెచ్ ఎ ఐ పిడి బి అశోక్ కుమార్, కే మల్లికార్జునరావు, బి నాగరాజు, గిడ్డయ్య, ల్యాండ్ అక్విజేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యం లో జాబ్ మేళా-42 మందికి ఉద్యోగ అవకాశాలు

నియామక పత్రాలు అందజేసిన కంపెనీ ప్రతినిధులు




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 27:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయంలో 'సత్యం వాసంశెట్టి ఫౌండేషన్' పర్యవేక్షణలో నిర్వహించిన జాబ్ మేళాలో 42 మంది ఎంపిక అయ్యారు. ఇందులో డబ్ల్యూ ఎన్ ఎస్ లో 11 మంది, కాన్సెన్ట్రిక్స్ 6 , ఫోస్కాన్ 12 , విస్ట్రోన్ 9 , సైండ్లర్ 4 మంది ఎంపిక అయ్యారు. ఎంపికైన వారికి కంపెనీ ప్రతినిధులు చేతులు మీదుగా మంగళవారం సాయంత్రం ఉపాధి కార్యాలయంలో నియామక పత్రాలు అందించారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ప్రతివారం రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయంలో పలు కంపెనీలు జాబ్ మేళా నిర్వహిస్తున్న సంగతి విదితమే. నియోజవర్గంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు రాష్ట్రంలోని పలు కంపెనీలతో ఒప్పందం చేసుకొని దశలవారీగా జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు. ఉపాధి కల్పన నిరంతర ప్రక్రియగా సాగాలనదే మంత్రి సుభాష్ ఆశయం. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పరశురామ్, మహేష్, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్, సీఈవో అనిల్ ఉండు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన కంపెనీ హెచ్ఆర్ లకు మరియు "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" కు ఉద్యోగ అవకాశం పొందిన వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏరియా ఆసుపత్రిలో ఆపరేషన్

# థియేటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

- అనపర్తి ఏరియా ఆసుపత్రిలో డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 27:** అనంతరం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ సాధారణంగా జరిగే ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇది అనపర్తి ఏరియా ఆసుపత్రికి సంబంధించి ఇటీవల రోగులు దగ్గర నుంచి గాని, ప్రజల దగ్గర నుంచి గాని వస్తున్న ఫీడ్ బ్యాక్ చూసినట్లయితే సర్వీసెస్ సక్రమంగా అందుబాటులో ఉంటున్నాయి. అదేవిధంగా ఐజినిక్గా చేస్తున్నారనిది ఫీడ్ బ్యాక్ వస్తా ఉంది. ముఖ్యంగా స్టాఫ్ నర్సు తక్కువగా ఉండటం ఇటీవల కాలంలో జనరల్ ఫిజీషియన్ వి ఆర్ ఎస్ మీద వెళ్ళడం, అలాగే ఆర్థోపెడిక్ డాక్టర్ ట్రాన్స్ఫర్ అవ్వడం ఇటువంటి సమస్యలు గుర్తించడం జరిగింది. సమావేశం నుంచి రీజనల్ డైరెక్టర్ సెక్రటరీ హెల్త్ తో మాట్లాడడం స్టాఫ్ నర్స్ రిక్రూట్ చేసే విధంగా ఆదేశాలు ఇవ్వలని కోరడం జరిగింది. అనపర్తి ఆస్పత్రికి సంబంధించి నర్సింగ్ స్టాఫ్ ను రిక్రూట్ చేసుకోవడం కోసం ఇంటర్వ్యూస్ కూడా కండక్ట్ చేశామని. ఆల్మోస్ట్ 19 మందితో రిలీజ్ చేశారు. అవి కూడా తొందర్లోనే ట్రాన్స్ఫర్లు కంప్లీట్ అవ్వగానే నియామకం జరుగుతుందని. అదేవిధంగా ఏదైతే 100 పడకల ఆసుపత్రి గురించి నిర్మాణ పనులు జరుగుతూ ఉన్నాయో, ఆ ఏజెన్సీని కూడా తొందరగా కంప్లీట్ చేసి, డిసెంబర్ కల్లా పూర్తి చేసి ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కోరడం జరిగింది. తప్పనిసరిగా ఇక్కడ వైద్య సేవలకు సంబంధించి రాజీ పడే ప్రసక్తే లేదు. ఏరియా ఆసుపత్రి కాదు నియోజకవర్గంలోని పీహెచ్సీలు, సిహెచ్సిలు, వెల్నెస్ క్లినిక్ సెంటర్లు గాని అన్ని ప్రజలకు సక్రమంగా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ సమావేశానికి హాజరైన హెచ్డిఎస్ సెంబర్లకు, వైద్య సిబ్బందికి, వైద్యేత సిబ్బందికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈ సమావేశంలో అనపర్తి టౌన్ కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్యసిబ్బంది, ఎచ్ డి ఎస్ మెంబర్లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేని సన్మానించిన

# బ్రహ్మా నాయుడు వెలమ సంక్షేమ సంఘ సభ్యులు





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 27:** అనపర్తి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో పందలపాక గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీ బ్రహ్మా నాయుడు వెలమ సంక్షేమ సంఘం అనపర్తి ,మండపేట నియోజకవర్గం సభ్యులు అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని సత్కరించడం జరిగింది. వివరాల్లోకి వెళితే అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి బొడ్డు ముత్యాల రావు కి రాష్ట్ర బూత్ కమిటీ వింగ్స్ సెక్రటరీ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ నాకు అప్పచెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైయస్ఆర్సీపీ నాయకులు పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి ) మండల అధ్యక్షులు, సత్తి హరి ప్రసాద్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు, రోంగల అప్పాజీ పద్మావతి జడ్పిటిసి బిక్కవోలు, నొడు వెంకటరమణ ఎంపీపీ రాయవరం, బొడ్డు ముత్యాలరావు రాష్ట్ర బూత్ కమిటీ వింగ్స్ సెక్రటరీ, సిరిపురపు శ్రీనివాస్ మాజీ ఏఎంసి చైర్మన్ రాయవరం, గురునాగు ఆరికరేవుల వైయస్ఆర్సీపీ నాయకులు, వాసిరెడ్డి వాసు బిక్కవోలు మండలం ప్రచార కమిటీ అధ్యక్షులు, కొల్లు రాంబాబు రాయవరం వైస్ ప్రెసిడెంట్, రెడ్డి మహాలక్ష్మి నాయుడు బిక్కవోలు వెలమ సంఘ నాయకులు, డాక్టర్ కిలపర్తి సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ మాజీ జెడ్పిటిసి, జామి రామకృష్ణ వెలమ సంఘ నాయకులు ఊలపల్లి, పాలచర్ల అబ్బు, కర్రి ఇజ్రాయిల్ రెడ్డి, గొలుగూరి నాగిరెడ్డి, పడాల వీర్రాఘవరెడ్డి, కర్రి సతీష్ ఎంపిటిసి, యాసలపు శ్రీను వైఎస్, బందారు అప్పారావు, రెడ్డి గజాలు, రెడ్డి చల్లారావు, చీపురుపల్లి ఆనంద్, బొడ్డు ఆనంద్, ధరణికోట ఏసు, మల్లిడి చౌదరారెడ్డి , బొడబొళ్ళ రాంబాబు ఊలపల్లి , గొర్రిపోటి శ్రీనివాస్ బలభద్రపురం, బొడ్డు అప్పారావు పందలపాక, గొర్రపల్లి మల్లేష్ పందలపాక, బొడ్డు వెంకట శ్రీనివాస్ పందలపాక, పెనగంటి త్రిమూర్తులు, యాసలపు బుజ్జి, యాసలపు శ్రీనివాసు రాయవరం, కామర్షి దుర్గాప్రసాద్ కొమరిపాలెం, నాళం సత్తిబాబు ఆరికరేవుల , రంగాపురం సర్పంచ్ గండికోట వీరభద్రం, గండికోట అప్పారావు, పొట్లూరి రాంబాబు తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ మొత్తం ఖాళీ అవుతుంది

- తప్పు చేసిన వారు, తప్పుగా వాగిన వారు తప్పించుకోలేరు
- మహానాడు కార్యక్రమం సందర్భంగా పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- లోకేష్ నా తెలుగు కుటుంబం కార్యక్రమం ప్రజలు, కార్యకర్తల నుంచే వచ్చింది
- రాప్తాడు, ధర్మవరం నుంచి మహానాడుకు తరలిన కార్యకర్తలు



**అంకుశం న్యూస్ అనంతపురం మే 27:** వచ్చే మహానాడుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనేది మొత్తం ఖాళీ అవుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. కడప కేంద్రంగా మంగళవారం ప్రారంభమైన మహానాడు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల నుంచి ముఖ్యనాయకులంతా మహానాడుకు బయలుదేరి వెళ్లారు. సహచర ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో సునీత, శ్రీరామ్ మహానాడులో పాల్గొన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రసంగాల అనంతరం వారు మీడియాతో తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కడపలో తొలిసారి జరుగుతున్న మహానాడుతో వైసీపీలో వణుకు ప్రారంభమైందన్నారు. మా పార్టీ విధి విధానాలు.. ప్రజల కోసం ఏం చేస్తున్నాం.. గత ఐదేళ్లలో ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాం వంటి అంశాలను చంద్రబాబు, నారా లోకేష్ లు స్పష్టంగా తెలియజేశారన్నారు. గత ఐదేళ్లలో తప్పులు చేసిన వారు, తప్పుగా వాగిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఇప్పటికే కొందరికి చట్టప్రకారం దండన పడుతోందన్నారు. మరోవైపు నారా లోకేష్ ప్రకటించిన ఇది నా తెలుగు కుటుంబం కార్యక్రమం గురించి స్పందించారు. లోకేష్ ప్రకటించిన ఆరు శాసనాలు ప్రజల నుంచి, పార్టీ కార్యకర్తల ఇచ్చిన స్ఫూర్తి నుంచి వచ్చాయన్నారు. రానున్న రోజుల్లో వీటిన్నింటినీ చేతల్లో



అమలయ్యేలా లోకేష్ చూపిస్తారని.. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ స్పష్టం చేశారు...

## అహల్య బాయి హొల్కర్ 300వ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై బీజేపీ నేతల సమీక్ష.

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 27:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో మే 30న జరగనున్న పవిత్రమూర్తి అహల్య బాయి హొల్కర్ 300వ జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉత్సవాల విజయవంతం కోసం కార్యాచరణ ప్రణాళికపై బీజేపీ టౌన్ మండల అధ్యక్షులు జింక చంద్ర ,రూరల్ అధ్యక్షులు గోట్లూరు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్,తాడిమర్రి మండలం అధ్యక్షుడు దేవర రాము,బీజేపీ నాయకులు తో చర్చ జరిగింది అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోస్టర్లు, పత్రికలు విడుదల చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.



## స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో సేవాకార్యక్రమాలు




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 27:** రైజింగ్ హ్యాండ్స ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి శ్రీ తెతలి రామిరెడ్డి మంగయమ్మ మహిళా వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధుల సౌకర్యార్థం 25 కేజీల బియ్యం రస్కులు బిస్కెట్ ప్యాకెట్లు మధ్యాహ్నం భోజనాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## యోగ" ను ప్రతి ఒక్కరు అలవరచుకోవాలి"

డి యం హెచ్ ఓ . డా ఈ బి దేవి





**అంకుశం న్యూస్ అనంతపురం మే 27:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో యోగా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు
ర్యాలీఅంతర్జాతీయ యోగ దినోస్తావం (జూన్ 21 ,2025 .)కార్యక్రమం లో భాగంగా "యోగాంధ్ర " మాసోత్సవం (21/5/2025 నుండి 21/6/2025)కార్యక్రమం 7 రోజు యోగా పై ప్రజల అవగాహన కోసం ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ ర్యాలీ కారక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి,యోగ నోడల్ అధికారి డా ఈ బి దేవి ప్రారంభించారు , ఈ ర్యాలీ అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ నుండి సప్తగిరి సర్కిల్ మరియు శ్రీకంఠం సర్కిల్ మీదుగా తిరిగి ఆర్ట్స్ కళాశాల కు చేరుకోవడం జరిగింది , ర్యాలీ లో పాల్గొన్న ర్యాలీ అమాంతం అనేక స్లోగన్స్ ఇవ్వడం జరిగింది
ముఖ్యంగా సంపూర్ణ ఆరోగ్యం యోగతో సాధ్యమని , యోగచేయండి ఆరోగ్యంగా ఉండండి ,
- మన ఆరోగ్యం మన చేతులలో
- డు యోగ నో రోగ
- ఆసనం ఆరోగ్యానికి శ్యాసనం

అంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ కొనసాగించారు .
ఈసందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి , యోగాంధ్ర కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి డా ఈ బి దేవి యోగ యొక్క ప్రాముఖ్యత గూర్చి యోగ లో పాల్గొన్న వారికి తెలియపరిచారు . అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాలు మేరకు "యోగ ఫర్ వన్ ఎర్త్ , వన్ హెల్త్ "అన్న నినాదం యోగాఫర్ సెల్ఫ్ అండ్ యోగ ఫర్ సోసైటీ"అన్న లక్ష్యం తో ఈ నెల మే 21 తేదీ నుండి జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోస్తావం వరకు జిల్లా యందు ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా యోగ తరగతులు వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందని అలాగే యోగ ద్వారా అనేక రకాల జబ్బులను ముందుగానే నివారించుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా యోగ చేసుకోవాలని దీని వలన మానసిక మరియు శారీరక ఆరోగ్యం పొందడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆయుష్ జిల్లా అధికారి డా రాంకుమార్ , డా లల్యా నాయిక్,, ఎన్ సి డి డా నారాయణస్వామి ,యోగ మాస్టర్లు గురురాజరావు , కృష్ణవేణి ,చలపతి , డి పి ఆర్ ఓ గురుస్వామి శెట్టి ,డెమో త్యాగరాజ్ , ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ , వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కిరణ్ ,జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్ ,ఐ యం ఎ, డా మురళి కృష్ణ , డా శ్రీనాథ్ , ఆర్ట్స్ కాలెజ్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ , ఐ సి డి ఎస్ శ్రీదేవి , వివేకానంద యోగకేంద్రం దివాకర్ ,ఆంజనేయులు , రాజశేఖర్ ,బ్రహ్మకుమారీలు, ఆర్టాఫ్ లివింగ్, వివిధ నర్సింగ్ కాలేజీలవిద్యార్థులు ,మొదలగువారు పాల్గొన్నారు.

## ఉచిత ఐఓఎల్ కంటి శిబిరమును పేద ప్రజలు సద్వినియోగం చేసుకోండి...యువర్స్ ఫౌండేషన్



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 27:** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) లో జూన్ 1వ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన్ క్యాంపు చైర్మన్ షేక్ సికిందర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్వాతి క్లినిక్ లో శిబిరమునకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి నెల మొదటి ఆదివారం నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు( బెంగళూరు వెస్ట్ లయన్స్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి) వారు, యువర్స్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ వైద్య శిబిరం నందు వైద్యులచే కంటి శుక్లములు ఉన్న వారిని ఉచితముగా ఐ ఓ ఎల్ ఆపరేషన్లు చేయబడును అని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి వెలుగును ప్రసాదించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ రాధాకృష్ణ,, ఫాస్ట్ ప్రెసిడెంట్ వైకె శ్రీ నివాసులు, ఏ .ఎల్. కే. కోటేశ్వరరావు, డాక్టర్ బి వి.సుబ్బారావు, వీ. ఆర్. సి.గుప్తా, చాంద్ భాషా , బండి నాగేంద్ర, ఓ. వి. ప్రసాద్, సీకే రామాంజనేయులు కేతా. లోకేష్- కౌన్సిలర్ పాల్గొన్నారు.